6-08-2026_Layout 1 07-08-2026 06:05 Page 1

ప్రజాకవి గద్దర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆ మహనీయుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.




# అక్షరశక్తి

The Power of Pen

Evening Daily

గురువారం 6 ఆగస్టు 2026 వరంగల్ సంపుటి: 20 సంచిక: 276 పేజీలు 07


# నగరంలో నకిలీ వైద్యం





మెరుపు దాడులు

2

- అనుమతి లేని క్లినిక్ లపై మెరుపు దాడులు
- వైద్య వృత్తి దుర్వినియోగంపై టీజీఎంసీ సీరియస్
- 16 మంది నకిలీ వైద్యులపై కేసులు
- రిజిస్ట్రేషన్ దుర్వినియోగంపై వైద్యురాలికి షోకాజ్ నోటీసులు

రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, వ్యాపారం చేస్తున్న క్లినిక్ లపై తెలంగాణా వైద్య మండలి మెరుపు దాడులు చేసింది. వరంగల్ నగరంలో వైద్య వృత్తి దుర్వినియోగం, నకిలీ వైద్యం, అనుమతి లేని క్లినిక్‌ల నిర్వహణపై తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసీ) కఠిన చర్యలు ప్రారంభించింది. శివనగర్, కరిమాబాద్, కీర్తినగర్, కాజీపేట, ఊరుగొండ, ఊర్సు, ఫోర్ట్ వరంగల్ ప్రాంతాల్లో పోలీసుల బందోబస్తుతో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 16 మంది నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేసేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసింది. గతంలో కూడా ఇలాంటి దాడుల్లో చాలా మంది పట్టుబడ్డారు. అయినా కానీ వీరు విచ్చల విడిగా వైద్యాన్ని వ్యాపార దందా గా మార్చారు. అర్హత లేని వైద్యం పై చర్యలు తీసుకోవడానికి కఠిన చట్టాలు వస్తేనే రోగుల ప్రాణాలు తీసే నకిలీ వైద్యుల ఆటకట్టించవచ్చు అని వైద్య వర్గాలు అంటున్నాయి.

- అక్షరశక్తి, వరంగల్






## ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళి

**అక్షరశక్తి, హైదరాబాద్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లోని వారి విగ్రహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, సురభి వాణీదేవి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా, గండ్ర వెంకటరమణ, బానోత్ శంకర్ నాయక్, కోరుకంటి చందర్, మెతుకు ఆనంద్, బిగాల గణేష్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.



## ములుగులో పర్యటించనున్న సీఎం

- పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
- ఈనెల 12లోపు అన్నిపనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు
- ఎస్పీతో కలిసి సమీక్షా సమావేశం






# నగరంలో నకిలీ వైద్యం

**అనుమతి లేని క్లినిక్ లపై మెరుపు దాడులు**

**వైద్య వృత్తి దుర్వినియోగంపై టీజీఎంసీ సీరియస్**

**16 మంది నకిలీ వైద్యులపై కేసులు**

**రిజిస్ట్రేషన్ దుర్వినియోగంపై వైద్యురాలికి షోకాజ్ నోటీసులు**



**అక్షరశక్తి, వరంగల్:** రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, వ్యాపారం చేస్తున్న క్లినిక్ లపై తెలంగాణా వైద్య మండలి మెరుపు దాడులు చేసింది. వరంగల్ నగరంలో వైద్య వృత్తి దుర్వినియోగం, నకిలీ వైద్యం, అనుమతి లేని క్లినిక్ల నిర్వహణపై తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసీ) కఠిన చర్యలు ప్రారంభించింది. శివనగర్, కరిమాబాద్, కీర్తినగర్, కాజీపేట, ఊరుగొండ, ఊర్సు, ఫోర్ట్ వరంగల్ ప్రాంతాల్లో పోలీసుల బందోబస్తుతో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 16 మంది నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేసేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసింది. గతంలో కూడా ఇలాంటి దాడుల్లో చాలా మంది పట్టుబడ్డారు. అయినా కానీ వీరు విచ్చల విడిగా వైద్యాన్ని వ్యాపార దందా గా మార్చారు. అర్హత లేని వైద్యం పై చర్యలు తీసుకోవడానికి కఠిన చట్టాలు వస్తేనే రోగుల ప్రాణాలు తీసే నకిలీ వైద్యుల ఆటకట్టించవచ్చు అని వైద్య వర్గాలు అంటున్నాయి.

### ఫస్ట్ ఎయిడ్ పేరుతో మోసం....

నగరంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల పేరుతో జరుగుతున్న వైద్య విధానం వెలుగులోకి వచ్చింది. చట్ట విరుద్ధంగా ఇన్‌పేషెంట్ సేవలు అందించడం, బెడ్లు ఏర్పాటు చేసి రోగులను చేర్చుకోవడం, సెలైన్‌లు, స్టెరాయిడ్ ఇంజెక్షన్లు ఇవ్వడం, అపరిశుభ్ర వాతావరణంలో చికిత్సలు నిర్వహించడం, బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనలకు విరుద్ధంగా పారవేయడం వంటి తీవ్రమైన ఉల్లంఘనలు వెలుగుచూశాయి.

అత్యంత ఆందోళనకరంగా నమోదిత వైద్యుల రిజిస్ట్రేషన్‌ను దుర్వినియోగం చేస్తున్న ఘటనలను కూడా టీజీఎంసీ గుర్తించింది. ఫోర్ట్ రోడ్‌లోని కావ్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు ఎ. రమేష్, నమోదిత వైద్యురాలు డా. శ్రీహిత రిజిస్ట్రేషన్ వివరాలను అక్రమంగా వినియోగించినట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో ఆమెకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు మండలి వెల్లడించింది. నమోదిత వైద్యులు తమ రిజిస్ట్రేషన్‌ను ఇతరులకు వినియోగించేందుకు అనుమతించడం తీవ్రమైన వృత్తిపరమైన ఉల్లంఘన అని స్పష్టం చేసింది.

### పరారీలో నకిలీ వైద్యుడు....

మెడికల్ అధికారుల తనిఖీల సమాచారం అందగానే అక్రమ అబార్షన్లు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నకిలీ వైద్యుడు రుద్ర భాస్కర్ పరారయ్యాడు. మరో నకిలీ వైద్యుడు లక్ష్మీనారాయణ కేసుల భయంతో తన క్లినిక్‌లోని బెడ్లు, వైద్య పరికరాలు, వాడిన సిరంజీలు, మందుల సీసాలు తొలగించినట్లు అధికారులు గుర్తించారు.

### పట్టుబడ్డ నకిలీలు...

టీజీఎంసీ దాడుల్లో ఎ. రాములు , శివనగర్ కమలాకర్, జయశ్రీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, కీర్తినగర్, బండి రమేష్ శ్వేత ఫస్ట్ ఎయిడ్ సెంటర్, శివనగర్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర క్లినిక్, కీర్తినగర్ ,బాబురావు, శివనగర్, ఎ. రమేష్ -- కావ్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్, ఫోర్ట్ రోడ్ కృష్ణమూర్తి , కరిమాబాద్ టి. రాజమౌళి, విజయదుర్గ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, కరిమాబాద్, శివశంకర్ గడ్డం హరీష్, గడ్డం శ్రీనివాస్, ఊర్సు
ఎం. సిద్ధేశ్వర్ -- జయలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, జి. రామకృష్ణ ఫోర్ట్ వరంగల్, కుమారస్వామి,సుధాకర్ కాజీపేట, ఊరుగొండకు చెందిన వెంకట రాములు పట్టుబడ్డారు.

### టీజీఎంసీ హెచ్చరిక

నకిలీ వైద్యం, అనుమతి లేని క్లినిక్‌లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల పేరుతో చట్టవిరుద్ధ వైద్య సేవలు, నమోదిత వైద్యుల పేర్లు, రిజిస్ట్రేషన్ దుర్వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఈ సందర్భంగా టీజీఎంసీ హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని తెలిపింది. ప్రజలు కూడా చికిత్స పొందే ముందు సంబంధిత వైద్యుడు తెలంగాణ వైద్య మండలి లేదా నేషనల్ మెడికల్ కమిషన్‌లో నమోదైన వైద్యుడేనా అనే విషయాన్ని తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని అధికారులు సూచించారు. నకిలీ వైద్యుల సమాచారం ఉంటే 91543 82727 నంబర్‌కు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

---

# రూ.1.05 కోట్ల బీమా చెక్కు అందజేత

**ఉద్యోగుల సంక్షేమానికి టీజీఎన్‌పీడీసీఎల్ కట్టుబడి ఉంది : సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

**అక్షరశక్తి, హనుమకొండ:** టిజిఎన్పీడీసీఎల్ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. హన్మకొండ, నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో గురువారం హనుమకొండ టౌన్ డివిజన్ పరిధిలోని కాజీపేట సెక్షన్‌లో లైన్‌మన్‌గా విధులు నిర్వహించిన ఉకంటి ప్రకాష్ గారి భార్య ఉకంటి సంధ్యకు సీఎండీ రూ. 1.05 కోట్ల బీమా చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టులో విధులు పూర్తి చేసుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉ కంటి ప్రకాష్ మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి యూనియన్ బ్యాంక్ సాలరీ ప్యాకేజీ గ్రూప్ ఇన్సూరెన్స్ ద్వారా అందుతున్న రూ. 1.05 కోట్ల బీమా మొత్తం ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలుస్తుందని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లల విద్యాభ్యాసం, భవిష్యత్ అవసరాలకు కొంతమేర అండగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఉకంటి ప్రకాష్ కుమారుడు ఉకంటి ప్రణవ్ కు కారుణ్య నియామకం కింద టీజీఎన్‌పీడీసీఎల్‌లో ఉద్యోగం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ అధికారి కమలాకర్ గంటి, నక్కలగుట్ట బ్రాంచ్ మేనేజర్ బసవరాజు వి.కె, ఇతర ఉన్నతాధికారులు, టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# హర్ ఘర్ తిరంగా అభియాన్‌ను విజయవంతం చేయాలి: రావు పద్మ రెడ్డి

**అక్షరశక్తి, హనుమకొండ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపడుతున్న "హర్ ఘర్ తిరంగా" అభియాన్‌ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి రావు పద్మ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని, ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు ప్రతి ఇంటికీ చేరుకోవాలని సూచించారు. సమావేశంలో మాజీ మేయర్ డా. టి. రాజేశ్వర్ రావు, రాష్ట్ర నాయకులు పులి సర్వోత్తమ్ రెడ్డి, దేవనూరి మేఘనాథ్, కందగట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

6-08-2026_Layout 1 07-08-2026 06:05 Page 3



# పెద్ది సుదర్శన్ రెడ్డి మహోన్నతతనం



నరసంపేటలో నేను చూసింది ఒక అంతిమయాత్ర కాదు... తెలంగాణ ఆత్మకు ప్రత్యక్ష రూపం. కొన్ని సంఘటనలు వార్తలుగా ముగిసిపోతాయి. కొన్ని సంఘటనలు చరిత్రలో ఒక తేదీగా మిగిలిపోతాయి. కానీ మరికొన్ని సంఘటనలు మనసును అంతలా కదిలిస్తాయి. వాటి గురించి రాయకుండా మనసు ఊరుకోదు. అవి మనలో ప్రశ్నలను రేకెత్తిస్తాయి. మనిషి గురించి... సమాజం గురించి...జీవిత పరమార్థం గురించి...మళ్లీ ఆలోచించేలా చేస్తాయి.

ఇటీవల మాజీ ఎమ్మెల్యే శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి అంతిమయాత్ర నాకు అలాంటి Life-changing Experience నే కలిగించింది.

ఆ రోజు నేను కేవలం ఒక నాయకుడి అంతిమయాత్రకు వెళ్లలేదు... ఒక సమాజం తన మనిషిని ఎలా గుండెల్లో పెట్టుకుంటుందో ప్రత్యక్షంగా చూశాను. దాదాపు నాలుగు కిలోమీటర్లు మోటార్‌సైకిల్‌పై ప్రయాణించి... అనంతరం మరో రెండు కిలోమీటర్లు వేలాది మంది ప్రజల మధ్య కాలినడకన నడుస్తూ నివాళి అర్పించాను. ఆ రెండు కిలోమీటర్ల ప్రయాణం నా జీవితంలో మరచిపోలేని Emotional Journey గా మిగిలిపోయింది.

నిజం చెప్పాలంటే...

అది కేవలం ఒక అంతిమయాత్ర కాదు...

అది ఒక Historic Peopleკs Tribute.

ఒక Collective Memory.

ఒక Silent Revolution of Love.

ఒక Emotional Connect.

ఒక Living Legacy. తెలంగాణ ఉద్యమ కాలంలో నాకు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డిగారితో మంచి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం రాజకీయ ప్రయోజనాల కోసం కాదు... తెలంగాణ భావజాలం చుట్టూ ఏర్పడిన ఆత్మీయ అనుబంధం. అంతేకాదు... నా ప్రాణ సహోదరుడు, ఉద్యమ సహచరుడు, సామాజిక ఉద్యమకారుడు, కవి, వక్త, గొప్ప Humanitarian అయిన అడ్వకేట్ అబ్దుల్ నబీ (నెక్కొండ) గారికి శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు అత్యంత సన్నిహితులు. ఆ రెండు కుటుంబాల మధ్య ఉన్న ఆత్మీయత కారణంగా సుదర్శన్ రెడ్డి గారి గురించి మా మధ్య ఎన్నో సందర్భాల్లో చర్చలు జరిగేవి. ఆ చర్చల ద్వారా నేను ఆయన గురించి ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నాను.

ప్రజల మధ్య పనిచేసిన నాయకుడు...

ఉద్యమ స్ఫూర్తి కలిగిన వ్యక్తి...

ఒక Grassroots Leader...

ఒక Peopleკs Leader...

కానీ కొంచెం గర్వంగా మెలిగే మనిషి అనే భావన నాలో ఉండేది.

కానీ... నరసంపేటలో నేను చూసింది ఆ అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేసింది.

ఆ రోజు రోడ్డు మీద నిలబడ్డ జనసముద్రాన్ని చూసి నా ఆలోచనలే మారిపోయాయి.

"ఇంత ప్రేమా?" "ఇంత అనుబంధమా?"

"ఒక ప్రజాప్రతినిధి పట్ల ప్రజలు ఇంత భావోద్వేగంతో స్పందిస్తారా?" అని నా మనసు నన్నే ప్రశ్నించింది. నేను నిజంగానే నివ్వెరపోయాను. ఆ రోజు నేను చూసింది ఒక పార్టీ కార్యక్రమం కాదు. ఒక రాజకీయ ప్రదర్శన కాదు. ఎవరో బలవంతంగా తీసుకొచ్చిన జనసమూహం కాదు.

అది స్వచ్ఛందంగా వచ్చిన ప్రజల Heartfelt Tribute. ఒక Extraordinary Public Response. ఒక Peopleკs Verdict.

పల్లెల నుంచి... తండాల నుంచి... రైతు పొలాల నుంచి... చిన్న వ్యాపారుల నుంచి... యువత నుంచి... మహిళల నుంచి... వృద్ధుల నుంచి... ప్రతి వర్గానికీ చెందిన ప్రజలు ఒకే భావంతో నిలబడ్డారు. అక్కడ ఒక గొప్ప విషయం నాకు స్పష్టమైంది. ఒక నాయకుడిని గొప్పవాడిని చేసేది పదవి కాదు. ప్రజల గుండెల్లో సంపాదించిన Legacy.

ప్రజల విశ్వాసంతో సంపాదించిన Public Trust. ప్రజల ప్రేమతో పొందిన Moral Authority.

అప్పుడే నాకు మహాకవి కాళోజీ గారి వాక్యాలు గుర్తొచ్చాయి

"పుట్టుక నీది... చావు నీది... బతుకంతా ప్రజలది."

ఆ మాటల్లోనే ప్రజా జీవితానికి పూర్తి నిర్వచనం దాగి ఉంది. ప్రజల కోసం జీవించిన మనిషి...చివరి ప్రయాణం కూడా ప్రజల మధ్యనే సాగుతుంది. ఆ రోజు నరసంపేటలో నేను అదే చూశాను.

ఇంకో ఆలోచన కూడా నా మనసులో మెదిలింది. మనిషి మరణం అనివార్యం. పుట్టిన ప్రతి ఒక్కరూ ఒకరోజు ఈ లోకాన్ని విడిచి వెళ్లాల్సిందే. కానీ... ప్రతి ఒక్కరికీ ఇలాంటి ప్రజా నివాళి దక్కదు. ఎందుకు? ఎందుకంటే... మరణం అందరికీ ఒకటే అయినా... జీవితం అందరిది ఒకేలా ఉండదు. సమాజంతో బంధం ఏర్పరచుకున్నవారికే సమాజం కన్నీరు కారుస్తుంది. ప్రజల బాధలను తన బాధలుగా భావించిన వారినే ప్రజలు తమవాడిగా గుర్తుంచుకుంటారు.

అందుకే ప్రపంచ మేధావి కార్ల్ మార్క్స్ చెప్పిన ఒక మాట ఈ సందర్భంలో ఎంతో Meaningful గా అనిపిస్తుంది

"మానవ సంబంధమైన ఏ విషయమూ నాకు పరాయిది కాదు."

ఇది కేవలం ఒక సూక్తి కాదు.

ఇది ఒక Humanitarian Philosophy.

ఒక ప్రజానాయకుడు తన జీవితమంతా ఆచరించాల్సిన విలువ. శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ప్రజా జీవితం కూడా ఇదే తత్వానికి దగ్గరగా కనిపించింది. ఆ రోజు అక్కడ ఇంకో విశేషం నేను గమనించాను. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. బీజేపీ నాయకులు ఉన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. సీపీఐ, సీపీఎం, ఇతర రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. రాజకీయ విభేదాలు... సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు...పార్టీల మధ్య పోటీ... అన్నీ ఆ రోజు ఒక క్షణం పక్కకు తప్పుకున్నాయి. అందరూ ఒకే వరుసలో నిలబడి శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి నివాళి అర్పించారు. ఇది కేవలం ఒక నాయకుడికి ఇచ్చిన గౌరవం మాత్రమే కాదు. ఇది తెలంగాణ సమాజం రాజకీయాల కంటే Humanity, Compassion, Empathy, Respectకు ఇచ్చే విలువకు ఒక Living Example.

ఆ దృశ్యం నాకు మరో గొప్ప సత్యాన్ని నేర్పింది.మనిషి జీవితంలో చివరకు మిగిలేది...సంపద కాదు.

అధికారం కాదు. హోదా కాదు.

ప్రజల హృదయాల్లో సంపాదించిన Respect.

ప్రజల విశ్వాసంతో పొందిన Public Trust.

సమాజం ఇచ్చిన Moral Authority.

ప్రజల ప్రేమతో నిర్మించుకున్న Enduring Legacy మాత్రమే. ఆ రోజు నరసంపేటలో వేలాది మంది ప్రజలు ఒక్క మాట కూడా మాట్లాడకుండానే ఆ సత్యాన్ని ప్రపంచానికి తెలియజేశారు.అది చూసిన తర్వాత నేను ఈ వ్యాసం రాయకుండా ఉండలేకపోయాను.

నిజం చెప్పాలంటే... ఈ వ్యాసాన్ని రాయించింది నా కలం కాదు. ఆ రోజు నేను చూసిన ప్రజానీరాజనం.

ఆ కన్నీళ్లు. ఆ నిశ్శబ్దం. ఆ గౌరవం.

ఆ ప్రేమ. ఆ అనుబంధం. ఆ రోజు నేను చూసింది పెద్ది సుదర్శన్ రెడ్డి గారి వ్యక్తిగత గొప్పతనానికి నిదర్శనమా? అవును.

కానీ...అంతకంటే గొప్పగా నేను చూసింది తెలంగాణ ప్రజల మనసు.

తెలంగాణ మనిషి ఎంత ప్రేమిస్తాడో... ఎంత కృతజ్ఞతతో ఉంటాడో... ఎంత Humanitarian Spirit తో స్పందిస్తాడో... అది నరసంపేట రహదారుల మీద వేలాది మంది ప్రజలు ప్రపంచానికి చూపించారు.

ఆ రోజు నేను ఒక నాయకుడికి నివాళి అర్పించడానికి వెళ్లాను. కానీ... తిరిగి వస్తున్నప్పుడు... తెలంగాణ ప్రజల గొప్పతనానికి నమస్కారం చేసి వచ్చాను.

అమెరికాలో జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానాయకుడు మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ ఒక గొప్ప ప్రశ్న అడిగాడు-- – Lifeკs most persistent and urgent question is: What are you doing for others?

తెలుగులో...

జీవితం ఎప్పటికప్పుడు అడిగే అత్యంత గొప్ప ప్రశ్న -- నీవు ఇతరుల కోసం ఏమి చేశావు?"

ఈ ఒక్క ప్రశ్న ప్రతి ప్రజాప్రతినిధి... ప్రతి ఉద్యమ నాయకుడు... ప్రతి ప్రజాసేవకుడు... తనను తాను ప్రతిరోజూ అడగాల్సిన Fundamental Question.

ఎందుకంటే...

పదవీకాలం ముగుస్తుంది. రాజకీయాలు మారిపోతాయి. అధికారాలు శాశ్వతం కావు. కానీ...ప్రజలు గుర్తుంచుకునేది...

వారి కోసం నీవు చేసిన పనిని.

వారి జీవితాల్లో నీవు మిగిల్చిన Impact ను.

నరసంపేట నాకు నేర్పిన జీవిత సత్యం కూడా ఇదే. ఆ రోజు అక్కడ నిలబడి నేను ఒక్కసారిగా నన్ను నేనే ప్రశ్నించుకున్నాను.

మనిషి ఎందుకు బతుకుతున్నాడు?

ఆస్తి కోసం? అధికారం కోసం?

పేరు కోసం? లేక... తాను లేని తర్వాత కూడా తన గురించి ప్రేమగా మాట్లాడే మనుషులను సంపాదించుకోవడానికా?

నా మనసు ఇచ్చిన సమాధానం చాలా స్పష్టంగా ఉంది. మనిషి సంపాదించాల్సింది డబ్బు మాత్రమే కాదు. మనుషులు కూడా. ఎందుకంటే...చివరి ప్రయాణంలో...

బ్యాంకు ఖాతాలు రావు. భవనాలు రావు. ఆస్తులు రావు. పదవులు రావు.

వస్తే... ప్రేమతో నిండిన మనుషులే వస్తారు.

ఆ రోజు నరసంపేట రహదారుల మీద నేను చూసింది అదే. ప్రజల ప్రేమకు Price Tag ఉండదు. ప్రజల గౌరవాన్ని కొనలేం.

ప్రజల విశ్వాసాన్ని బలవంతంగా పొందలేం. ప్రజల కన్నీటిని నటించలేం. అది జీవితాంతం చేసిన Selfless Service కు మాత్రమే దక్కే గౌరవం. తెలంగాణ మరోసారి ప్రపంచానికి నిరూపించింది--- "పదవి కాదు... ప్రజల జీవితాల్లో వెలిగించిన వెలుగే శాశ్వతమైన Legacy."

పదవి కాదు... ప్రజల జీవితాల్లో వెలిగించిన వెలుగే శాశ్వత Legacy

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి గురించి మాట్లాడేటప్పుడు కేవలం ఆయన రాజకీయ జీవితాన్ని మాత్రమే ప్రస్తావించడం ఆయన పట్ల పూర్తి న్యాయం చేసినట్లుకాదు. ఒక ప్రజాప్రతినిధిగా ఆయన చేసిన సేవలను... ఒక ఉద్యమ నాయకుడిగా ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధాన్ని... ఒక పెద్దన్నగా ప్రజల జీవితాల్లో సంపాదించుకున్న స్థానాన్ని... అర్థం చేసుకున్నప్పుడే ఆయన వ్యక్తిత్వం సంపూర్ణంగా ఆవిష్కృతమవుతుంది.

ఆయన కేవలం ఒక మాజీ ఎమ్మెల్యే కాదు...

ఒక Visionary Peopleკs Leader...

ఒక Grassroots Leader...

ఒక Humanitarian...

ఒక Living Legacy.

నరసంపేట నియోజకవర్గ చరిత్రలో ఎన్నో మంది ఎమ్మెల్యేలు వచ్చారు... వెళ్లారు... ఎన్నికలు గెలిచారు... పదవులు చేపట్టారు... కానీ ప్రజల హృదయాల్లో శాశ్వత ముద్ర వేసిన నాయకులు మాత్రం చాలా అరుదు. అలాంటి అరుదైన Peopleკs Icon లలో శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి పేరు ముందువరుసలో నిలుస్తుంది.

ఒక ప్రజాప్రతినిధి విజయాన్ని కేవలం శాసనసభలో చేసిన ప్రసంగాలతో కొలవలేం. ఆయన వల్ల ఒక రైతు జీవితంలో వెలుగు వచ్చిందా? ఒక గ్రామానికి తాగునీరు చేరిందా? ఒక పేద కుటుంబానికి భూమి హక్కు దక్కిందా? ఒక నిరుపేద కన్నీరు తుడిచాడా? అనే ప్రశ్నలే అసలైన Performance Indicators. శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి

6-08-2026_Layout 1 07-08-2026 06:05 Page 4



ప్రజా జీవితాన్ని పరిశీలిస్తే... అలాంటి ఎన్నో సమాధానాలు కనిపిస్తాయి.
దశాబ్దాలుగా ఆ ప్రాంత ప్రజల కలగా మిగిలిపోయిన పాకాల చెరువుకు గోదావరి జలాలను అందించే ప్రయత్నం...
ఆయన ప్రజా జీవితంలోని అత్యంత Historic Achievemenలలో ఒకటిగా ప్రజలు గుర్తుచేసుకుంటారు. నీటి కోసం ఎదురు చూసిన భూములకు జీవం పోయడం...
ఎండిన పొలాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేయడం...
కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదు. అది వేలాది రైతు కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశను నింపిన Transformational Public Service. అందుకే రైతు కళ్లలో ఆయన కేవలం ఒక ఎమ్మెల్యే కాదు...
నీటిని తీసుకొచ్చిన మనిషి. పంటకు ప్రాణం పోసిన నాయకుడు.
ఆ ప్రాంత భవిష్యత్తును మార్చాలని కలలు కన్న Visionary Leader. అలాగే...
భూమిలేని పేదలకు భూ పట్టాలు అందేలా చేసిన కృషి... గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలను తగ్గించేందుకు బోర్లు వేయించడం... గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం...
ఈ కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ కృతజ్ఞతతో గుర్తు చేసుకుంటున్నారు.
ప్రతి గ్రామంలో అభివృద్ధి కనిపించాలి...
ప్రతి రైతు పొలంలో పచ్చదనం కనిపించాలి...
ప్రతి పేదవాడి ఇంట్లో ఆశ కనిపించాలి...
అనే ఆలోచనతో పనిచేసే నాయకత్వమే నిజమైన Transformational Leadership.
అలాంటి నాయకత్వమే కాలాన్ని దాటి ప్రజల హృదయాల్లో జుఆంబతీఅఅన్ర ావన్లుఞఎ గా నిలుస్తుంది. ఈ సందర్భంలో నెల్సన్ మండేలా చెప్పిన ఒక గొప్ప మాట గుర్తుకు వస్తుంది---
" What counts in life is not the mere fact that we have lived. It is what difference we have made to the lives of others."
తెలుగులో...
" మనిషి ఎంతకాలం జీవించాడన్నది కాదు... ఇతరుల జీవితాల్లో ఎంత మంచి మార్పు తీసుకొచ్చాడన్నదే అతని జీవితానికి అసలైన విలువ."
ఈ ఒక్క వాక్యం శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ప్రజా జీవితానికి అద్దం పడుతుంది.
ఎందుకంటే... ప్రజలు ఈరోజు గుర్తుచేసుకుంటున్నది ఆయన పదవిని కాదు...
ఆయన చేసిన Selfless Serviceను.
ఆయన నిర్మించిన Public Trustను.
ఆయన చూపించిన Compassionను.
ఆయన ఆచరించిన Integrity ని.
ఆయన సంపాదించిన Peopleµs Love ను.
అందుకే... ప్రజల ప్రేమతో జీవించిన నాయకులు... చరిత్రలో పేర్లు మాత్రమే కాదు... ప్రజల హృదయాల్లో Forever Living Inspirations గా నిలిచిపోతారు.
"మా ఎమ్మెల్యే" కాదు... "మా పెద్దన్న"
కరోనా మహమ్మారి ప్రపంచాన్నే వణికించిన రోజుల్లో... ప్రజలు భయంతో ఇళ్లలో బంధింపబడిన సమయంలో... నరసంపేట నియోజకవర్గ ప్రజల పట్ల శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు చూపిన శ్రద్ధ... పరామర్శ... సహాయక చర్యలను... అక్కడి ప్రజలు ఈరోజు కూడా మరిచిపోలేదు. ఆ కష్టకాలంలో ప్రజలకు ధైర్యం చెప్పడం... అందుబాటులో ఉండడం... అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం...
ఒక ప్రజాప్రతినిధి బాధ్యతను మించి...
ఒక Compassionate Leader గా...
ఒక Humanitarian గా...
ఒక కుటుంబ పెద్దగా నిలిచిన నాయకత్వాన్ని ప్రతిబింబించింది. అందుకే నేను నరసంపేట





ప్రజల మధ్య నడుస్తూ ఒక విషయం గమనించాను. చాలామంది ఆయనను...
మా ఎమ్మెల్యే" అని పిలవలేదు.
"మా పెద్దన్న" అని పిలిచారుlి
ఆ ఒక్క పిలుపులోనే... ఆయన సంపాదించుకున్న Extraordinary Public Affection అంతా దాగి ఉంది.
ఒక మాజీ ఎమ్మెల్యేగా కాక...
ఒక Peopleµs Leader గా...
ఒక Grassroots Icon గా...
ఒక కుటుంబ సభ్యుడిగా... ప్రజల హృదయాల్లో ఆయన శాశ్వత స్థానం సంపాదించుకున్నారు.
శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఇంటి పేరు "పెద్ది" కావచ్చు... కానీ నరసంపేట నియోజకవర్గంలోని దాదాపు ప్రతి ఇంటిలో... "మా పెద్దన్న" అనే ఆప్యాయ స్థానం మాత్రం ఆయన సంపాదించుకున్నారు. అది ఓట్లతో వచ్చే గౌరవం కాదు. అది అధికారంతో వచ్చే గౌరవం కాదు. అది జీవితమంతా ప్రజలతో నడిచి... వారి కష్టాలను తన కష్టాలుగా భావించి... వారి కన్నీటిని తుడిచి...
వారి ఆశలకు అండగా నిలిచిన నాయకుడికి మాత్రమే దక్కే Peopleµs Love.
అందుకే...
నరసంపేట ప్రజలు ఆయనకు ఇచ్చిన అంతిమ వీడ్కోలు... ఒక వ్యక్తికి ఇచ్చిన గౌరవం మాత్రమే కాదు. అది ఒక ఉద్యమవీరుడికి సమర్పించిన People's Salute.
ఒక ప్రజానాయకుడికి అర్పించిన Gratitude Tribute. ఒక Living Legacy కి సమాజం సమర్పించిన గౌరవ వందనం.
ఆ రోజు వేలాది మంది ప్రజల కళ్లలో కనిపించిన కన్నీటిని చూస్తుంటే...
వారు మాటల్లో చెప్పకపోయినా...
" పెద్దన్నా... మీరు భౌతికంగా మా మధ్య లేకపోయినా... మీ కుటుంబం ఒంటరిది కాదు. మీరు మా కోసం నిలిచినట్లే... ఇక మీ కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం."
అనే ఒక Silent Promise...
ఒక Collective Commitment...
ఒక Moral Responsibility...
ప్రతి హృదయంలో వినిపిస్తున్నట్లుగా నాకు అనిపించింది. అదే ఒక ప్రజానాయకుడు జీవితాంతం సంపాదించుకున్న అసలైన సంపద. అది బ్యాంకుల్లో ఉండదు.
అది అధికార భవనాల్లో ఉండదు.
అది ఆస్తి పత్రాల్లో కనిపించదు.
అది ప్రజల హృదయాల్లో మాత్రమే ఉంటుంది.
అందుకే ప్రపంచ చరిత్ర మనకు ఒక గొప్ప సత్యాన్ని చెబుతోంది... ప్రజల ప్రేమను సంపాదించిన నాయకులు ఎప్పటికీ మరణించరు. వారు... చరిత్ర పుస్తకాలలో మాత్రమే కాదు... ప్రజల జ్ఞాపకాలలో మాత్రమే కాదు... ప్రతి ఇంటి మాటల్లో...
ప్రతి మనసు జ్ఞాపకాల్లో...
ప్రతి కన్నీటి చుక్కల్లో...
ఒక Enduring Legacy గా...
ఒక Living Inspiration గా...
శాశ్వతంగా జీవిస్తూనే ఉంటారు.
ప్రేమను సంపాదించిన మనిషి ఎన్నడూ మరణించడు... ప్రపంచ విప్లవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన చేగువేరా ఒక గొప్ప మాట చెప్పాడు.
The true revolutionary is guided by great feelings of love. --- Che Guevara
తెలుగులో...
" నిజమైన విప్లవకారుడిని నడిపించేది అపారమైన ప్రేమ."
ఎంత గొప్ప మాట! విప్లవం అంటే చాలామంది కోపమని అనుకుంటారు. పోరాటమని అనుకుంటారు.
కానీ చేగువేరా ప్రేమనే అసలైన Revolutionary Force గా చూశాడు.
ఆ రోజు నరసంపేటలో నేను కూడా అదే ప్రేమను చూశాను. అది నినాదాల్లో లేదు.
అది జెండాల్లో లేదు. అది రాజకీయాల్లో లేదు.
అది ప్రజల కళ్లలో ఉంది. ఆ కన్నీటి చుక్కల్లో ఉంది. ఆ నిశ్శబ్ద నమస్కారాల్లో ఉంది.
ఆ వేలాది మంది కలిసి నడిచిన అడుగుల్లో ఉంది. అది ద్వేషం కాదు. అది రాజకీయం కాదు. అది Pure & Unconditional Love.
ఒక ప్రజానాయకుడిపై ప్రజలు చూపించిన నిర్మలమైన ప్రేమ. అందుకే నరసంపేటకు...
తెలంగాణకు... తెలంగాణ ప్రజలకు...
నా హృదయపూర్వక ప్రణామం.
ఎందుకంటే... తెలంగాణ అంటే కేవలం ఉద్యమాల నేల మాత్రమే కాదు.
తెలంగాణ అంటే కేవలం పోరాటాల నేల మాత్రమే కాదు. తెలంగాణ అంటే...
కృతజ్ఞత తెలిసిన ప్రజల నేల.
తమను ప్రేమించిన వారిని జీవితాంతం గుండెల్లో పెట్టుకునే ప్రజల నేల.
మనిషిని పదవితో కాదు... మనసుతో కొలిచే నేల. ఇది కేవలం ఒక రాష్ట్రం కాదు...
ఒక Civilization.
ఒక Humanitarian Society.
ఒక Soul of Telangana.
ఒక Living Inspiration.
నరసంపేట నియోజకవర్గం మాత్రమే కాదు...
ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుంచి...
తెలంగాణ నలుదిశల నుంచి...
తరలివచ్చిన ప్రజల అపూర్వ స్పందన...
అన్ని రాజకీయ పార్టీల నాయకులు...
ఉద్యమకారులు... సామాజికవేత్తలు...
యువత...మహిళలు...రైతులు...
కార్మికులు... అందరూ కలిసి ఒకే మాట చెప్పారు."ప్రజల ప్రేమకు రాజకీయాలకు అతీతమైన విలువ ఉంది." ఆ ప్రజాభిమానానికి ప్రతీకగా ప్రభుత్వం అధికార లాంఛనాలతో ఆయనకు అంతిమ వీడ్కోలు పలకడం కూడా ప్రజా జీవితానికి లభించిన ఒక State Honour గా నిలిచిపోయింది.
ఈ దృశ్యాన్ని చూసిన తర్వాత నా మనసులో ఒకే ఒక్క ఆలోచన వచ్చింది. ఈ మహోన్నత తెలంగాణ నేలలో జన్మించడం శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి అదృష్టం కాదు...
ఆయనలాంటి ప్రజానాయకుడిని పొందడం ఈ తెలంగాణ నేల అదృష్టం. అదే విధంగా...
ఈ తెలంగాణ నేల పరిమళాలను ఆస్వాదిస్తూ... ఈ నేల మానవీయ సంస్కృతిని చూస్తూ... ఈ నేల మనుషుల ప్రేమను అనుభవిస్తూ... ఈ నేల కృతజ్ఞతను నా హృదయంలో నింపుకుంటూ జీవిస్తున్న నేను కూడా నిజంగా అదృష్టవంతుడినే.
ఎందుకంటే... ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఇలాంటి నేల దొరకదు. ప్రతి ఒక్కరికీ ఇలాంటి ప్రజలు దొరకరు.
ప్రతి ఒక్కరికీ సేవను సంస్కృతిగా భావించే సమాజం దొరకదు. ప్రతి ఒక్కరికీ మనిషిని పదవితో కాదు...
మనసుతో కొలిచే నాగరికత దొరకదు.
అదే తెలంగాణ గొప్పదనం.
తెలంగాణను అర్థం చేసుకోవాలంటే...
దాని పోరాటాల చరిత్రను మాత్రమే కాదు...
దాని ప్రజల స్పందనను తెలుసుకోవాలి.
దాని కన్నీళ్లను అర్థం చేసుకోవాలి.
దాని కృతజ్ఞతను అనుభవించాలి.
అప్పుడే... ఈ నేల Compassion అర్థమవుతుంది. ఈ నేల Humanity అర్థమవుతుంది. ఈ నేల Character అర్థమవుతుంది. ఈ నేల Soul అర్థమవుతుంది.
అందుకే... ప్రజల ప్రేమను పదవికంటే గొప్ప విజయంగా మలుచుకుని... తన జీవితాన్నే ప్రజాసేవకు అంకితం చేసి... మరణానంతరం కూడా వేలాది హృదయాల్లో చిరంజీవిగా నిలిచిపోయిన ప్రజానాయకుడు...
శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి పవిత్ర స్మృతికి...
నా హృదయపూర్వక అశ్రునివాళి...
శతకోటి ప్రణామాలు.
ప్రజల ప్రేమతో సాగనంపబడిన మనిషి మరణించడు... అతను చరిత్రలో కాదు...
ప్రజల హృదయాల్లో జీవిస్తాడు.
అదే తెలంగాణ...
అదే ఈ నేల ఆత్మ...
అదే ఈ నేల మహోన్నత మానవీయ సంస్కృతి... ఆ మహోన్నత సంస్కృతికి నా శిరసు వంచి శతకోటి ప్రణామాలు.



రేపల్లె నరోత్తమ సూరి
అధ్యక్షుడు
ది హ్యూమన్ ఫోరమ్ - తెలంగాణ





# ఘనంగా జయశంకర్ జయంతి ఉత్సవాలు

**అక్షరశక్తి, వరంగల్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల రంగశాయిపేట వరంగల్ ఎన్ఎస్ఎస్ మరియు చరిత్ర శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆర్ ప్రేమలత అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిర్వహించడానికి జయశంకర్ సార్ పాత్ర అతి ముఖ్యమైనదని నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ఉద్యమాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లి ఉద్యమాన్ని ప్రముఖ పాత్ర పోషించారు. 1969 లో జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని నిర్వహించడంలో మరియు నాన్ ముల్కీ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో ప్రధాన పాత్ర పోషించి తెలంగాణ పితామహుడుగా అందరికీ గర్వకారణంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి భగీరద్ మరియు చరిత్ర విభాగాధిపతి డాక్టర్ ఎం కృష్ణవేణి జయశంకర్ ఉద్యమాన్ని విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి పరమేష్ అధ్యాపకులు భగీరథ డాక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, డాక్టర్ శ్రీధర్ డాక్టర్ నాగపరమేష్ ,డాక్టర్ రమేష్ డాక్టర్ మీనాజుద్దీన్, డాక్టర్ సుస్మిత, డాక్టర్ శైలజ, డాక్టర్ రాజన్న, రమేష్ ,ప్రదీప్, ఆశాజ్యోతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు 28వ డివిజన్ విశ్వకర్మ వీధిలో ఆయన విగ్రహానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గందె నవీన్, రత్నం సతీష్, గడల కుమార్, కూచన క్రాంతి కుమార్, కట్ట రాజేందర్, కందుకూరి చంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

అలాగే, తెలంగాణ సిద్ధాంతకర్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లోని స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ఇన్చార్జి హెడ్ ఫైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి. ప్రసాద్, డాక్టర్ ఎ. సురేష్, డాక్టర్ కె. సోమశేఖర్, డాక్టర్ ఎ. రమేష్,





డాక్టర్ ఎం. గిరిప్రసాద్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సంగెం మండల పార్టీ సీనియర్ నాయకుడు రమేశ్ బాబు బందెల పూలమాలవేసి నివాళులర్పించారు. పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం క్రాస్ రోడ్స్ లోని ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా జీవితాంతం పోరాడిన ఆయన, ఉద్యమానికి సైద్ధాంతిక దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగాల సుధాకర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. బాలసముద్రంలోని జయశంకర్ స్మృతి వనంలో డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం, విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు మాట్లాడారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఆచార్య అలుగోజు సదానందం జయశంకర్ సేవలను స్మరించుకుంటూ ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, మహేశ్వరం ప్రభాకర్, ఆకోజు సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: చల్లా ధర్మారెడ్డి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ గొర్రెకుంట క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన జయశంకర్ విగ్రహానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆచార్య జయశంకర్ కు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సర్ జయంతి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రథమ జయంతి వేడుకలను గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విద్యార్థి ఉద్యమ నాయకుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, సంకు నర్సింగరావు, చెన్నం మధు, మేకల బాబురావు తదితరులు పాల్గొని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తెలంగాణ ప్రజల్లో “మన వనరులతో మన అభివృద్ధి” అనే ఆలోచనను బలంగా నాటిన మహనీయుడు ఆచార్య ప్రొఫెసర్ కె. జయశంకర్ అని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు జయశంకర్ పరిశోధనలు, విశ్లేషణలు, భావజాలం బలమైన సిద్ధాంతపరమైన పునాదిగా నిలిచాయని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు, సీఈలు, సీఎంజీఎంలు, జీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.









6-08-2026_Layout 1 07-08-2026 06:05 Page 6




# మధ్యతరగతి జీవితాలే మోటివేషన్..



ఎదగాలనే సంకల్పం బలంగా ఉంటే ఏ రంగంలోనైనా సత్తా చాటవచ్చు. ప్రతీ మనిషిలో ఏదో ఒక ప్రత్యేకత ఖచ్చితంగా దాగి ఉంటుంది. దాన్ని గుర్తించడంలో చాలా మంది విఫలం అవుతుంటారు. కొందరు మాత్రమే తనకున్న పరిమితులను దాటి ప్రపంచానికి కొత్తగా పరిచయం అవుతుంటారు. అలాంటి వారిలో స్రవంతి చందు ఒకరు. గాయని కావాలనే లక్ష్యానికి చేరువ కాలేకపోయినా, మధ్యతరగతి బతుకుల మహాభారతాన్ని మనసుకు హద్దుకునేలా చెబుతూ, చితికిపోతున్న చిన్న కుటుంబాల బాధ్యతను ఇన్‌స్టా రీల్స్ ద్వారా చాలా చక్కగా చెబుతున్నారు. తెలంగాణా మట్టి వాసనల పదాలతో ఆకట్టుకుంటున్నారు. అతి తక్కువ కాలంలోనే 51 వేలమంది ఫాలోవర్లను సంపాదించుకొని తెలంగాణా ప్రజల అభిమాన అక్కగా, కుటుంబ సభ్యురాలిగా గుర్తింపు పొందిన స్రవంతి చందు మన ఓరుగల్లు బిడ్డ. అధ్యాపకురాలిగా పనిచేస్తూ, సామాజిక బాధ్యతను మోస్తున్న స్రవంతి మధ్యతరగతికి ఒక దిక్సూచి.

- అక్షరశక్తి, ప్రధాన ప్రతినిధి






### మాటే మంత్రం....

కొందరు మాట్లాడితే వినాలి అనిపిస్తుంది. మాటల్లో స్పష్టత విషయంపై అవగాహన ఉంటే వినసొంపుగా ఉంటుంది. పేదరికం అనుభవించి, నలుగురు ఆడపిల్లల తల్లిదండ్రుల మానసిక స్థితి, ఆర్థిక పరిస్థితుల మధ్య నలిగిన అనుభవంలో నుండి మాటలు స్రవంతి చందు నోట వినిపిస్తాయి. కుటుంబంలో తండ్రి స్థానంలో ఉన్న వారి విలువను చెప్తూ, పిల్లల బాధ్యతలను గుర్తు చేస్తూ తమ్మీ అని ఆత్మీయంగా మన మనసు తడుతుంది. "స్రవంతి చందు రైట్స్" పేరుతో ఇన్ స్టా లో పేజీలో చేసిన రీల్స్ ప్రతీ ఒక్కరినీ ఖచ్చితంగా ఆలోచింపజేస్తుంది. ఒక వీడియో చూసాక బాగుంది అనిపిస్తుంది, రెండో వీడియో చూసాక ఆసక్తికరంగా ఉంటుంది, మూడో వీడియో చూసాక అరె ఇది మన ఇంటి లాంటి సమస్యనే కదా అనిపిస్తుంది. ఆ తర్వాత స్రవంతి చేసిన వీడియోలను చూస్తే మన ఇంటి ఆడపిల్ల ను చూస్తున్నట్టు, కుటుంబ సమస్యలు, మన ఇంట్లో జరుగుతున్న విషయాలనే చెప్తున్నట్టు అనిపిస్తుంది. తాగకు తమ్మీ... తాగి చెడిపోకు తమ్మీ.. అంటూ అక్కలా బతిమాలుతుంది. సక్కగా ఉండమని సద్ది మూట లాంటి మాటలు చెప్తుంది.

### ఇప్పుడు జరిగింది రేపు జరగొద్దు

జీవితం అంటే కష్టాలు ఎక్కువ, సుఖాలు తక్కువ. మరీ మధ్య తరగతి బతుకుల్లో కష్టాలు కుటుంబ సభ్యుల్లా నిత్యం అంటుకునే ఉంటాయి. మోటివేషన్ కు అర్థమే తెల్వదు.. నేను చెప్పేది మోటివేషన్ కాదు, ఇప్పుడు జరిగింది రేపు అస్సలు జరగద్దు.. జర జాగ్రత్తగా ఉండు అని చెప్తుంది. జీవితంలో ఏదైనా సాధించాలి అంటే గెలిచినోడితో కాదు, ఓడిపోయినోడితో తిరుగు...ఎలా గెలవాలో నేర్పిస్తాడు అని గెలుపు సూత్రాన్ని సింపుల్ గా చెప్తారు. దోస్తానా మంచిదే గానీ నీ దోస్తు గాడే మంచోడు కాదు తమ్మీ అని, చెడు సావాసాలు మంచిది కాదు అని మందలిస్తుంది. ఉద్యోగరీత్యా అధ్యాపకురాలిగా తెలంగాణా, ఆంధ్రా, తమిళనాడు తిరిగాను. భాష వేరైనా, మనుషులు వేరైనా మన మధ్య తరగతి బతుకు బాధలు ఒక్కటే అని ఈ వీడియో లు చేస్తున్నా అని స్రవంతి అంటారు.

### పేదరికం నుండి పెద్దరికం....

వరంగల్ లోని కొత్తవాడకు చెందిన అతి సాధారణ కుటుంబంలో స్రవంతి చందు ఎన్నో ఆశలతో పెరిగింది. కార్పొరేట్ చదువులు లేకున్నా కష్టపడి కాకతీయ యూనివర్సిటీ లో ఎంఎస్సీ జీవాలజీ, ఫాతిమా లో బీఈడీ పూర్తిచేశారు. ప్రస్తుతం నెల్లూరులో ఉంటూ ప్రైవేట్ కళాశాలలో నీట్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. ఇంట్లో నలుగురు ఆడపిల్లలో ఒకరిగా ఉన్నా, నలుగురిలో పేరు సంపాదించుకోవాలి అనే ఆశయమే సామాజిక మాధ్యమాల ద్వారా మనలో మార్పును కోరుకుంటున్నది. మంచి గాయని కావాలని అనుకున్నా, అందుకు కుటుంబ పరిస్థితులు అనుకూలించలేదు. అయినా ఎవరినీ నిందించలేదు. స్వతహాగా తన టాలెంటుకు పదును పెట్టింది. అతి తక్కువ కాలంలోనే ఇన్ స్టా లో 51 వేల మంది ఫాలోవర్లను, లక్షల మంది అభిమానాన్ని సంపాదించింది. ఇప్పటి వరకు 497 వీడియో లు చేసింది. మధ్యతరగతి తల్లిదండ్రుల, ఆ ఇంట్లో పెరిగే అబ్బాయిల కష్టాలు, అత్త గారి ఇంట్లో ఆడవాళ్లు పడే ఇబ్బందులు, ఆడవాళ్ళ వల్ల అబ్బాయిల కష్టాలు, బంధువులు, ఆర్థిక ఇబ్బందులు ఇలా అన్ని రకాల సమస్యలను వడబోసి అద్భుతంగా చెబుతోంది.

### యాక్టింగ్, సింగింగ్ అంటే చాలా ఇష్టం: స్రవంతి చందు



చిన్నప్పటి నుంచి నటన అంటే చాలా ఇష్టం. మంచి సింగర్ కూడా కావాలని ఉండేది. కానీ ఇంట్లో ప్రోత్సాహం, అలాంటి ఆర్థిక పరిస్థితులు లేకపోవడం వల్ల నా ఆశయాలు నెరవేర్చుకోలేక పోయాను. మొదటి నుండి ఉన్నది ఉన్నట్టు చెప్పడం నాకు అలవాటు. అలా కొన్ని నా అనుభవాలను కొన్ని వీడియోలుగా చేశాను. మంచి రెస్పాన్స్ రావడంతో నాలాంటి వారి మధ్యతరగతి సున్నితమైన సమస్యలను స్క్రిప్ట్ గా రాసుకొని చేస్తున్నాను. అమ్మ, నాన్న పాలు అమ్మి మమ్మల్ని పోషించారు. మొదట 750 రూపాయల జీతంతో టీచర్ గా చేశాను. కష్టాలు చాలా తెలుసు. 19 సంవత్సరాలుగా అధ్యాపక వృత్తిలో ఉంటూ బాధ్యతగా చేస్తున్న కంటెంట్ గానీ, నా జానర్ గానీ వేరు. నేను చేసిన వీడియోలకు ప్రశంసలే ఎక్కువ వస్తాయి. వారి ప్రోత్సాహం, నమ్మకాన్ని ఎప్పుడూ కోల్పోకూడదని సమాజహితమైన వీడియోలు చేస్తున్నాను.

# ములుగులో పర్యటించనున్న సీఎం

**పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి**

**ఈనెల 12లోపు అన్నిపనులు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ఎస్పీతో కలిసి సమీక్షా సమావేశం**

**అక్షరశక్తి, ములుగు:** ములుగు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, 12వ తేదీ లోపు అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించనున్న సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ముఖ్య మంత్రి



పర్యటన లో అధికారులు అప్రమత్తంగా ఉండి అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. పైలాన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, సమావేశ మందిరం, మంత్రివర్గ గది, అదనపు కలెక్టర్ల చాంబర్ల లో అవసరమైన అన్ని సదుపాయాలతో సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఆగస్టు 12వ తేదీలోపు అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.
మేడారం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి హెలిప్యాడ్ ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మ- రమ్మతులు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. వీఐపీల బస కోసం ప్రత్యేక అతిథి గృహాలను సిద్ధం చేయడంతో పాటు, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. వైద్య శాఖ అన్ని అత్యవసర సదుపాయాలతో సిద్ధంగా ఉండాలని, అవసరమైన మందులు, వైద్య బృందాలు, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు.
హెలిప్యాడ్ ప్రాంతంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమ- ర్థవంతంగా నిర్వర్తించాలని, శాఖల మధ్య సమన్వయం లోపించకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమీక్షించి, ఆగస్టు 12వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు,ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, ఎస్డిసి ప్రతాప్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుషీల్ వంశీ, ఆర్డీవో కృష్ణవేణి, డి ఎస్ పి రవీందర్, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిబిఎఫ్ ఆధ్వర్యంలో చుండూరు మృతవీరులకు నివాళి



**అక్షరశక్తి, హసన్‌పర్తి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్ర కులమైన రెడ్ల ఆధిపత్యానికి పదుల సంఖ్యలో నేలకొరిగిన చుండూరు దళిత మృత అమరవీరుల త్యాగాలను వృధా కానీయమని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ తెలిపారు. గురువారం నాడు హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చుండూరు ఘటన జరిగి 36 సంవత్సరాలు అయిన సందర్భంగా చుండూరు దళిత మృత వీరులకు డిబిఎఫ్ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ చుండూరు ఘటనలో మృతి చెందిన దళితులకు న్యాయం చేయడంలో అగ్రకులాల ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వాలు విఫలమైనాయని ఆరోపించారు. అనంతరం గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చుంచు నరేష్, ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డిబిఎఫ్ జిల్లా నాయకులు చుంచు రాజు, దామోదర్ రెడ్డి, సింగారపు మహేష్,చుంచు క్రాంతి, సందెల పౌలు,కనుకయ్య, ప్రభాకర్, కర్ణాకర్, శ్రీనివాస్, మేకల మల్లయ్య, బచ్చలకూర చంద్రయ్య, రాజు, బంగారి రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## పీజీ 3, 4వ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలని వినతి

**అక్షరశక్తి,కేయూ క్యాంపస్:** కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని పీజీ రెండో సంవత్సరం 3వ, 4వ సెమిస్టర్ ఫలితాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంకు గురువారం వినతిపత్రం అందజేశారు.
ఎల్ఎల్‌బీ, బీఈడ్, సీపీజీఈటీ కౌన్సెలింగ్‌లు కొనసాగుతున్న నేపథ్యంలో ఫలితాలు, సర్టిఫికెట్లు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. పీజీ 3వ, 4వ సెమిస్టర్ ఫలితాలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి శివకుమార్, వంశీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పెరుకారి జన్మదిన వేడుకలు

**అక్షరశక్తి,హనుమకొండ:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుకారి శ్రీధర్ రావు జన్మదిన వేడుకలు హనుమకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీధర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా దాస్యం వినయ్ భాస్కర్ శ్రీధర్ రావుకు పూల మొక్కను బహుకరించి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెరుకారి శ్రీధర్ రావు మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన దాస్యం వినయ్ భాస్కర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సేవలో మరింత అంకితభావంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు సహోదర్ రెడ్డి, తాల్లపెల్లి జనార్ధన్ గౌడ్, విజయ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పెరుకారి శ్రీధర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## సాయి బోధనలు నేటి మానవాళికి ఆచరణీయం

**అక్షరశక్తి, హనుమకొండ:** శ్రీ షిర్డీ సాయిబాబా బోధించిన "శ్రద్ధ -- సబూరి" సూత్రాలు నేటి మానవాళికి అత్యంత ఆచరణీయమైనవని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న అన్నారు. గురువారం హనుమకొండ సాయిబాబా మందిరాన్ని సందర్శించిన ఆయనకు ఆలయ చైర్మన్ మతకుమల్లి హరిగోపాల్ సూచనల మేరకు ధర్మకర్తలు వెయ్యి గండ్ల రమేష్, నిమ్మల శ్రీనివాస్, ఆలయ పూజారులు కిషోర్ శర్మ తదితరులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సాయికృష్ణ,రాజు భక్తులు, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.